
ప్రజాశక్తి
బుధవారం 24 సెప్టెంబర్ 2025
5
శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు





కలెక్టర్‌కు సన్మానం

ప్రజాశక్తి -నెల్లూరు కార్పొరేషన్ : నూతనంగా బాధ్యతలు చేపట్టిన కలెక్టర్ హిమాన్షు శుక్లాని జనసేన సీనియర్ నాయకులు నూనె మల్లికార్జున యాదవ్, ఇతర నాయకులతో మర్యాద పూర్వకంగా కలిశారు. పుష్పగుచ్ఛం అందజేసి శాలువతో సత్కరించారు. జనసేన పార్టీ ఎల్లప్పుడూ ప్రజల పక్షాన నిలుస్తూ, ప్రభుత్వ అధికారులతో కలిసి ప్రజలకు సేవ చేయడానికి సిద్ధంగా ఉందని నూనె మల్లికార్జున యాదవ్ తెలిపారు. గునుకుల కిషోర్, శ్రీపతి రాము, ఈగి సురేష్, ఏటూరి రవికుమార్ ,సుధా మాధవ్, పవన్ యాదవ్ ,పేనేటి శ్రీకాంత్, ప్రశాంత్ గౌడ్, కార్యాలయ ఇన్‌ఛార్జి జమీర్ పాల్గొన్నారు.



కలెక్టర్‌ను సన్మానిస్తున్న నాయకులు

రైతన్నకు 'మద్దతు' ఇవ్వలేరా..!

ప్రభుత్వం రైతులకు రకరకాల పథకాల పేరుతో మభ్యపెడుతోంది.. అన్నదాత సుఖీభవ, పిఎంకిసాన్ పథకం, ఈ-పంట, పెట్టుబడి రాయితీ, పచ్చిరొట్ట విత్తనాల పంపిణీ, వరి, ఇతర విత్తన పంపిణీ పథకాల పథకాల పేరుతో అనేక స్కీములు అమలుచేస్తున్నారు.. ఇదే సమయంలో రైతులు పండించిన పంటకు గిట్టుబాటు ధర కల్పించడంతో పూర్తిగా విఫలమౌతోంది. ప్రస్తుత ఖరీఫ్ రెండో పంట 2.47 లక్షల ఎకరాలకు సాగుచేసినట్లు అనధికార లెక్కలు చెబుతున్నాయి. ఈ -క్రాప్ కింద 1.98 లక్షల ఎకరాలు నమోదయ్యాయి. సుమారు 10 లక్షల పుట్లు దిగుబడి వస్తుండగా, ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయడానికి ముందుకు రావడం లేదు. దళారులు పుట్టికి రూ 5 వేలు దోపిడి ప్రారంభించారు. ఇదే జరిగితే జిల్లా రైతాంగంగా ఈ సీజన్‌లో సుమారు రూ 500 కోట్లు నష్టపోనున్నారు.

- **కొనుగోలు కేంద్రాలకు ప్రభుత్వం విముఖత**
- **10 లక్షల పుట్లు దిగుబడి**
- **దళారుల చేతుల్లో పుట్టికి రూ .5 వేల దోపిడీ**
- **ప్రభుత్వం స్పందించకుంటే రూ.500 కోట్లు దోపిడీ**
- **అన్నదాత రూ 20 వేలు.. రైతుకు నష్టం రూ 30 వేలు**



వర్షాలకు నేలకొరిగిన వరి పొలాలు

ప్రజాశక్తి -నెల్లూరు ప్రతినిధి

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రైతులకు మద్దతు ధర కల్పించడంలో నిర్లక్ష్యం వహిస్తున్నాయి. తమది రైతుల ప్రభుత్వమని చెప్పుకుంటూ అనేక రకాల పథకాలు ప్రకటిస్తున్నాయి. ఇంతవరకు బాగున్నా రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధర కల్పించడలో పూర్తిగా విఫలమౌతున్నాయి. దీంతో రైతులు వ్యవసాయం సాగుచేయడానికి సాహసం చేయడం లేదు. ప్రభుత్వం అన్నదాత సుఖీభవ, ఉచిత పంట బీమా, ఈ -క్రాప్, పెట్టుబడి రాయితీ, విత్తనపంపిణీ, సమగ్ర వ్యవసాయ ప్రయోగశాలలు, వ్యవసాయ యాంత్రీకరణ, డోన్లకు సబ్సిడీ, పోలంబడి, రైతులకు ఎక్స్‌గ్రేషియా, వంటి పథకాలు అమలు చేస్తుంది. ఇలా గ్రామీణ ప్రాంతాల్లో ఏ మేరకు అమలు జరుగుతున్నాయో రైతులకు తెలుస్తోంది. ప్రభుత్వాలు ఇన్ని పథకాలు అమలు చేస్తున్నా రైతులు రోజు రోజుకు సాగు విషయంలో వెనక్కి తగ్గుతున్నట్లు లెక్కలు చెబుతున్నాయి. జిల్లాలోని సోమశిల, కండలేరు ప్రాజెక్టులతోపాటు, కాలువులు, బోర్లు క్రింద ఏడాదికి సుమారు 13 లక్షల ఎకరాల్లో సాగుచేస్తున్నారు. ప్రతి ఏడాది రెండు కార్లు పంట సాగు చేస్తున్నారు. సోమశిల, కండలేరులో రెండో పంట విషయంలో సాగునీటి ఇబ్బం దులు వస్తున్నాయి. ప్రస్తుతం 2.47 లక్షల ఎకరాల్లో ఖరీఫ్ సాగుచేశారు. ఎరువులు, విత్తనాలు, పురుగుల మందులు, సాగు అన్ని అదికమించి ఎలా గొలా పంట సాగుచేశారు.

రైతులకు 'మద్దతు' ఇవ్వలేరా..!

సోమశిల ప్రాజెక్టు పూర్తి సామర్థ్యం.. 78 టిఎంసిలు, కండలేరు 68 టిఎంసిలు.. ఈ ప్రాజెక్టుల కింద తొలి పంటకు 5.45 లక్షల ఎకరాలు, రెండో పంటకు 2.47 లక్షల ఎకరాలకు ప్రతి ఏడాది సాగునీరు అందిస్తుంది. ప్రాజెక్టుల్లో ఉన్న నీటి నిల్వలను బట్టి నిర్ణయం చేస్తారు. ఈ సీజన్‌లో 2.47 లక్షల ఎకరాలు సాగుచేశారు. ప్రధానంగా కెఎన్‌ఎం 1638, కెఎన్‌ఎం 733, 1010 రకాలు సాగుచేశారు. సాగు ఖర్చులు పెరిగా రైతులు ఎన్నో కష్టాలతో సాగు చేశారు. ఇప్పుడు కొతలు ప్రారంభమైయ్యాయి. గత పంటకు జిల్లా వ్యాపితంగా 270 కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి, ధాన్యం కొనుగోలు చేయడానికి కసరత్తు చేశారు. ఇందులో కొంత సఫలమైయ్యారు. 2025-26 ఖరీఫ్ కోసం 1 జూన్ నుంచి అక్టోబర్ వరకు పుట్టి ధర కేంద్రం రూ 20,300 గా నిర్ణయించింది. దీనిని అమలు చేయడం లేదు. 2024-25 లో ఎడగారు క్రింద రూ 19750గా నిర్ణయించిన రేటునే ప్రస్తుతం ప్రభుత్వం అమలుచేస్తుంది. ఈ ధరలు కూడా అమల్లో లేవు. రాష్ట్ర ప్రభుత్వం రైతులకు గిట్టుబాటు ధర కింద రూ 19,750 నిర్ణయించారు. ఒక్క గింజకూడ కొనుగోలు చేయకపోవడంతో దళారులు, మిల్లర్లు రంగంలోకి దిగారు. ఇప్పటికే 50 శాతం వరికోతలు పూర్తి చేసుకున్నారు. ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయకపోవడం వర్షాల భయంతో పుట్టి రూ 14 వేలకే కల్లాల్లో తెగనమ్ముకుంటున్నారు. ధర తగ్గించడమే కాకుండా పుట్టికి 850 కేజీలు కాగా, వెయ్యి కేజీలు రైతుల నుంచి తీసు కుంటున్నట్లు తెలుస్తోంది. ప్రభుత్వ చేయూత లేకపోవడంతో భారీ నష్టానికి రైతులు పండించిన పంటను తెగనమ్ముకుంటున్నారు.



ధరలు రాక రొడ్ల మీద ధాన్యం నిల్వలు..

అన్నదాత రూ 20 వేలు..
నష్టం.. రూ 30 వేలు..!

ప్రభుత్వ విధానాలు రైతులకు ఏమాత్రం ఉపయోగపడడం లేదు. గత ప్రభుత్వం వైఎస్‌ఆర్ భరసా కింద ఎకరానికి రూ 13 వేలు ఇచ్చారు. తాము అధికారంలోకి వస్తే అన్నదాత సుఖీభవ కింద రూ 20 వేలు అందిస్తామని చంద్రబాబు నాయుడు హామీ ఇచ్చారు. కేంద్రం పిఎం కిసాన్ క్రింత రెండు సార్లు రూ 14వేలు, రాష్ట్రం రూ 6 వేలు కలిపి ఇవ్వనున్నారు. ప్రస్తుతం ఒక్క రూ 7 వేలు రూపాయాలు జిల్లాలోని 1,95,866 మందికి రూ 131 కోట్లు అందజేశారు. మొత్తంగా రూ 391 కోట్లు అందివ్వనుంది. రైతులకు ఎకరాని మూడు పుట్లు చేతికొస్తున్నాయి. ఏడాదికి రూ 30 వేలు నష్టం జరుగుతోంది. ఖరీఫ్‌లో రైతులకు గిట్టుబాటు ధర కల్పించకపోతే పుట్టికి రూ 5 వేల చొప్పున దళారులు, మిల్లర్లు తక్కువకు కొనుగోలు చేస్తున్నారు. ఈ మొత్తం సుమారు రూ 500 కోట్లు దొపిడి జరిగే అవకాశం ఉంది. అన్నదాత సుఖీభవ పథకం కింద కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఏడాదికి రూ 500 కోట్లు ఇస్తే, రైతులకు గిట్టుబాటు ధర లేక రెండు కార్లకు దిగుబడి రూపంలో సుమారు 30 లక్షల పుట్లు వస్తుంది. నష్టం సుమారు రూ 1500 నుంచి రూ 2000 కోట్లు వరకు ఉన్నట్లు లెక్కలు చెబుతున్నాయి. అన్నదాతను అదుకోడానికి ప్రభుత్వం ముందుకు రావాలని రైతులు, రైతు సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి. ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి, రైతులకు మద్దతు కల్పించాలని కోరుతున్నారు.

విద్యార్థులకు మెరుగైన సౌకర్యాలు : కలెక్టర్

ప్రజాశక్తి-నెల్లూరు

జిల్లాలోని ప్రభుత్వ వసతి గహాల్లో విద్యనభ్యసిస్తున్న విద్యార్థుల సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల అధికారులను ఆదేశించారు. మంగళవారం సాయంత్రం కలెక్టర్ తనఛాంబర్‌లో జిల్లాలోని ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, విభిన్న ప్రతిభా వంతుల శాఖలకు చెందిన సంక్షేమ హాస్టళ్ల పనితీరు, విద్యార్థులకు కల్పిస్తున్న వసతి సౌకర్యాలపై కలెక్టర్ సమీక్షించారు.కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని వివిధ శాఖల సంక్షేమ వసతి గహాల్లో విద్యను అభ్యసిస్తున్న విద్యార్థుల సంక్షేమమే ప్రధాన ధ్యేయంగా అధికారులు ప్రత్యేక శ్రద్ధ పెట్టాలన్నారు. వసతి గహాల్లో విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం, మెరుగైన వసతి సౌకర్యాలు కల్పించాలన్నారు. క్రమం తప్పకుండా కంటి, దంత మొదలైన వైద్య పరీక్షలు నిర్వహించాలన్నారు. హాస్టల్ భవనాల మరమ్మతులు, మరుగుదొడ్లు, కిటికీలు, విద్యుత్ మొదలైన కనీస వసతి సౌకర్యాలు తక్షణమే కల్పించాలన్నారు. పెండింగ్ లో ఉన్న హాస్టళ్ల భవన నిర్మాణ పనులను త్వరగా పూర్తి చేయాలన్నారు. గిరిజనులకు ఆధార్ కార్డులు, రేషన్ కార్డులను పూర్తిస్థాయిలో ఇప్పించాలని గిరిజన సంక్షేమ శాఖ అధికారులను ఆదేశించారు. గిరిజన సంక్షేమ శాఖ ప్రాజెక్ట్ అధికారి మల్లికార్జున్ రెడ్డి, ఎస్సీ, ఎస్ టి, బిసి, మైనార్టీ , విభిన్న ప్రతిభావంతుల సంక్షేమ శాఖల అధికారులు శోభారాణి, ప్రభావతి, వెంకట లక్ష్మమ్మ, హైఫా, మహమ్మద్ అయుబ్ ఉన్నారు.



సమీక్షలో మాట్లాడుతున్న కలెక్టర్ హిమాన్షు శుక్లా

పొగాకు రైతులకు అవగాహన

ప్రజాశక్తి-కందుకూరు : కందుకూరు వద్దనున్న పొగాకు బోర్డు వేలం కేంద్రంలో ప్రాంతీయ అధికార కార్యాలయం ఒంగోలు వారి ఆధ్వర్యంలో కందుకూరు1, 2 వేలం కేంద్రాల పొగాకు రైతులకు పొగాకు ఉత్పత్తుల పంట నియంత్రణ, ప్ర త్యామ్నాయ పంటలు, పంట మార్పిడి, పంటలు సాగుపై మంగళవారం అవగాహన సదస్సు జరిగింది. ఐసిఎఆర్ శాస్త్రవేత్త గంగాధర్,ఎఒ గీతా ప్రకాష్ ,కందుకూరు హార్టికల్చర్ కాలేజీ డీన్ విజయ భాస్కర్, కందుకూరు - 2 వేలం నిర్వాహనాధికారి, బి చంద్ర శేఖర్, ప్రాంతీయ కార్యాలయం వేలం నిర్వహణ అధికారి ఎం సత్య శ్రీనివాస్, రాజ్ గోపాల్, పొగాకు బోర్డు సిబ్బంది పాల్గొన్నారు. గంగాధర్ మాట్లాడుతూ పొగాకు పంటకు ప్రత్యామ్నాయ పంటలు అయిన మిరప, పత్తి, శనగ, కంది, మినుము, పెసర,మొక్క జొన్న, ప్రొద్దు తిరుగుడు, నువ్వులు, జనుము, మొదలగు పంటలు యొక్క నూతన వంగడాల వివరములు యాజమాన్య పద్ధతులు, దిగుబడి, సరాసరి ధర, మొదలగు సాగు మెలుకువలు, వివరించి లాభదాయకమైన ప్రత్యామ్నాయ పంటలు వైపు అడుగులు వేయవలిసిందిగా సూచించారు. మండల వ్యవసాయాధికారి మాట్లాడుతూ సిడిసి ప్రోగ్రాం కింద రాష్ట్ర ప్రభుత్వం పొగాకు పంటకు ప్రత్యామ్నాయ మైన లాభదాయకమైన పంటల సాగుకై చే చర్యల గురించి,వ్యవసాయ విభాగం వారు సరప చేయుచున్న వివిధ ఉత్పత్తులైన ట్రైకోడర్మ విరిడే, జనుము విత్తనములు, మొదలగు వాటి గురించి వివరించారు. ఇంకా సత్య శ్రీనివాస్, వేలం నిర్వహణ అధికారి అయిన చంద్ర శేఖర్ సూచనలు చేశారు.



మాట్లాడుతున్న సత్య శ్రీనివాస్

సచివాలయ సిబ్బందికి శిక్షణ

ప్రజాశక్తి - నెల్లూరు కార్పొరేషన్ : ఆంధ్ర ప్రదేశ్ ప్లానింగ్ డిపార్ట్మెంట్ సూచనల మేరకు స్వర్ణాంధ్ర విజన్ 2047 లో భాగంగా జీరో పావర్టీ పి4 శిక్షణ కార్యక్రమాన్ని వార్డు సచివాలయ కార్యదర్శులకు కస్తూర్బా కళాక్షేత్రంలో నిర్వహించారు. నగర కమిషనర్ వై.ఓ నందన్ పాల్గొని మాట్లాడుతూ పి4 కార్యక్రమంలో భాగంగా వి.ఆర్ మున్సిపల్ హై స్కూల్ లో ఇద్దరు వీధి పిల్లలను నెల్లూరు నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో దత్తత తీసుకొని వారిని స్కూల్ లో చేర్చడం తో సంతోషంగా ఉన్నారని తెలిపారు. నెల్లూరు నగరపాలక సంస్థ డిప్యూటీ డైరెక్టర్ జి.మాధురి, ఇంజనీరింగ్ విభాగం ఎస్.ఈ రామ్మోహన్ రావు, ఎంపీడీవో శైలేంద్ర కుమార్, ఏ ఎస్ ఓ లక్ష్మీ కుమారి, నెల్లూరు సిటీ %డ% రూరల్ నియోజకవర్గాల సి వి ఏ పి టీమ్ సభ్యులు166 సచివాలయ సిబ్బంది 1000 మంది పాల్గొన్నారు.

శిక్షణ తరగతులు ప్రారంభం

నగరపాలక సంస్థ కార్యాలయం కమాండ్ కంట్రోల్ సెంటర్ విభాగంలో నెల్లూరు కార్పొరేషన్, బుచ్చిరెడ్డిపాళెం నగర పంచాయతీ వార్డు శానిటేషన్ మరియు ఎన్విరాన్మెంట్ సెక్రటరీలు, ఎమినిటీస్ సెక్రటరీలు, శానిటరీ మేస్త్రీలకు ఒకరోజు స్కిల్ డెవలప్మెంట్ శిక్షణ తరగతులు నిర్వహించారు. కమిషనర్ వై.ఓ.నందన్ పాల్గొన్నారు

పరిసరాల పరిశుభ్రత ముఖ్యం

ప్రజాశక్తి-నెల్లూరు :నగరంలోని ఆదిత్య డిగ్రీ కళాశాల ఆవరణంలో స్వచ్ఛత హి సేవా కార్యక్రమంపై అవగాహన సదస్సు నిర్వహించారు. మంగళవారం సెంట్రల్ బ్యూరో ఆఫ్ కమ్యూనికేషన్, విక్రమ సింహపురి యూనివర్సిటీ ఎన్ఎస్ఎస్, ఆదిత్య డిగ్రీ కళాశాల వారి సంయుక్త సహకారంతో "స్వచ్ఛత హి సేవ" కార్యక్రమం నిర్వహించారు. నగరంలోని కేంద్ర సమాచార, ప్రసార మంత్రిత్వ శాఖకు చెందిన సెంట్రల్ బ్యూరో ఆఫ్ కమ్యూనికేషన్ కార్యాలయం ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సదస్సులో సెంట్రల్ బ్యూరో ఆఫ్ కమ్యూనికేషన్ భారత ప్రభుత్వం క్షేత్ర ప్రచార సహాయకులు పి హరికష్ణ మాట్లాడుతూ స్వచ్ఛతా హి సేవ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశం ప్రజలను పరిశుభ్రతా కార్యక్రమాలలో పాల్గొనేలా ప్రోత్సహించి, "పరిశుభ్రతే సేవ" అనే సందేశాన్ని వ్యాప్తి చేసి ప్రజలలో పరిశుభ్రత పట్ల అవగాహనను పెంచడం అన్నారు. విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు. వి సురేష్ డి ఐ ఓ, నాగేశ్వరరావు సీఈఓ సెట్నల్, ఏ మహేంద్ర రెడ్డి డి వై ఓ మేర యువ భారత్,డాక్టర్ ఉదయ్ శంకర్ ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్, డాక్టర్ కె వి సుబ్బారెడ్డి ఉన్నారు.




కోవూరు కమ్యూనిటీ హెల్త్ సెంటర్ ను

100 పడకల ఆస్పత్రిగా మార్చండి..

ప్రజాశక్తి -నెల్లూరు ప్రతినిధి

కోవూరు కమ్యూనిటీ హెల్త్ సెంటర్ ను 100 పడకల ఆస్పత్రిగా అప్ గ్రేడ్ చేయాలని ఎంఎల్ఎ వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి కోరారు. మంగళవారం ఆమె అసెంబ్లీలో మాట్లాడారు. ప్రభుత్వ వైద్య రంగాన్ని బలోపేతం చేసి పేద, మధ్యతరగతి ప్రజలను ఆదుకోవాలని, కోవూరు, బుచ్చిరెడ్డి పాళెం కమ్యూనిటీ హెల్త్ సెంటర్లలో డయాలసిస్ యూనిట్స్ ఏర్పాటు చేయాలని, ఎంపి వేమిరెడ్డి సహకారంతో రూ 2 కోట్ల 50 లక్షల సిఎస్ఆర్ నిధులతో మైపాడు పి హెచ్ సి 1 కోటి రూపాయలతో ఇందుకూరు పేట పి హెచ్ సి ని అభివద్ధి చేసామన్నారు. . కోవూరు ఆసుపత్రికి రూ 2 కోట్ల 85 లక్షలు బుచ్చిరెడ్డి పాళెం ఆసుపత్రికి రూ 3 కోట్ల 24 లక్షలు కొడవలూరు పి హెచ్ సిల రీ కన్స్ట్రక్షన్స్ కోసం నిధులు మంజూరు చేయాలని కోరారు. కోవూరులోని 30 పడకల కమ్యూనిటీ హెల్త్ సెంటర్ ను 100 పడకల ఏరియా హాస్పిటల్ గా అప్ గ్రేడ్ చేయాలని కోరారు సంజీవిని పథకం ద్వారా రాష్టంలో ప్రతి కుటుంబానికి రూ 25 లక్షల వరకు ఉచితంగా వైద్యం అందించాలన్న లక్ష్యంతో యూనివర్సల్ హెల్త్ పాలసీ అమలుకు శ్రీకారం చుట్టిన సిఎం చంద్రబాబు నాయుడుకి ఆమె ధన్యవాదాలు తెలిపారు.



అసెంబ్లీలో మాట్లాడుతున్న ఎంఎల్ఎ వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి

నగదు చోరీ కేసులో

నిందితులు అరెస్ట్

రూ. 2.10 కోట్లు స్వాధీనం



స్వాధీనం చేసుకునన నగదును చూపుతున్న పోలీసులు

ప్రజాశక్తి-నెల్లూరు :

యజమాని వద్ద కారు డ్రైవర్‌గా నమ్మకంగా పనిచేస్తూ రూ.2 కోట్ల 10లక్షల నగదుతో ఉడాయించిన ఓ వ్యక్తిని, అతనికి సహకరించిన ముగ్గురు వ్యక్తులను బాలాజీనగర్ పోలీసులు అరెస్ట్ చేశారు. వారి నుంచి రూ. 2 కోట్ల, 6 లక్షలా, 29వేలు నగదు, యజమాని నుంచి నగదు తీసుకొనే వేళ్లే క్రమంలో వినియోగించిన వాహనాలను స్వాధీనం చేసుకున్నారు. ఈ మేరకు ఆ వివరాలను మంగళవారం నగరంలోని ఉమేష్‌చంద్ర కాన్ఫరెన్స్ హాలులో నగర రూరల్ డిఎస్‌పిలు పి.సింధుప్రియ, ఘట్టమనేని శ్రీనివాసరావు నిందితుల అరెస్టు, నగదు, కార్లు స్వాధీనం వివరాలను మీడియాకు వెల్లడించారు. బాలాజీనగర్ పోలీసు స్టేషన్ పరిధిలో కలికి కోదండరామిరెడ్డి తన ఇంట్లో ఉన్న రూ. 2. 10 లక్షలు నగదు కనిపించడం లేదని పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీంతో నగర, రూరల్ డిఎస్‌పిలు బాలాజీనగర్ పోలీసు స్టేషన్ సిఐ కె.సాంబశివరావు, సిసిఎస్ సిఐ అశోక్‌కుమార్‌ల ఆధ్వర్యంలో రెండు బృందాలుగా విడిపోయి దర్యాప్తు ప్రారంభించారు. కర్నాటక రాష్ట్రానికి చెందిన మహేష్ నాయక్ నాలుగేళు గా కలికి కోదండరామిరెడ్డి వద్ద కారు డ్రైవర్‌గా పనిచేస్తున్నారు. యజమాని వద్ద పెద్ద మొత్తంలో నగదు చూసిన డ్రైవర్ తన తండ్రి సోమానాయక్ , కర్నాటక రాష్ట్రానికి చెందిన సన్ననాయక్ రమేష్, బసవరాజ్ భరత్ అను మరో ఇద్దరు స్నేహితుల సహకారంతో నగదుతో పారిపోయారు. కేసు దర్యాప్తులో భాగంగా పోలీసులు కర్నాటక రాష్ట్రం , మైసూరు జిల్లా, నంజంగుడు తాలుక, హల్లరే గ్రామం వద్ద నిందితుడిని, అతని తండ్రి సోమానాయక్‌ను అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద ఉన్న మారుతి షిఫ్టు కారు, నగదు స్వాధీనం చేసుకున్నామన్నారు. నిందితుడు, అతని తండ్రి ఇద్దరు పారిపోయేందుకు సహకరించిన సన్ననాయక్ రమేష్, బసవరాజ్ భరత్‌లను అదుపులోకి తీసుకొని వారి వద్ద ఉన్న కార్లను , నగదు రూ.10 లక్షలను స్వాధీనం చేసుకున్నామన్నారు. బాలాజీనగర్ పోలీసు స్టేషన్ సిఐ కె.సాంబశివరావు, సిసిఎస్ సిఐ అశోక్‌కుమార్, ఎస్‌ఐలు పి.విజయ్ శ్రీనివాస్, విశ్వనాథ్ రెడ్డి, హెడ్‌కానిస్టేబుల్స్ కె.వి.సుధాకర్, సుబ్రహ్మణ్యం, భాస్కర్, రమేష్, వెంకటరావు, కానిస్టేబుల్స్ హరి, తిరుపతి, సాయి కిషోర్, సురేష్, మొహమ్మద్ రఫీ, నాగరాజు ఉన్నారు.

రైతు కన్నీళ్లు చూసి.. ధాన్యం కొనండి..!

ప్రభుత్వానికి 'సోమిరెడ్డి' విజ్ఞప్తి

ప్రజాశక్తి -నెల్లూరు ప్రతినిధి

జిల్లా రైతాంగం కష్టపడి పండించిన పంటకు గిట్టుబాటు ధర రావడం లేదు.. ప్రభుత్వం వెంటనే కొనుగోలు కేంద్రాలు ఏర్పాటుచేసి అదుకోవాలని సర్వేపల్లి ఎంఎల్ఎ సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. మంగళవారం అసెంబ్లీలో ఆయన మాట్లాడారు. నెల్లూరు జిల్లాలో రైతులు సుమారు 3 లక్షల ఎకరాల్లో రెండో పంటగా వరి సాగు చేశారన్నారు. సుమారు 9 లక్షల టన్నుల దిగుబడి వచ్చే అవకాశం ఉందన్నారు. ప్రధానంగా కోవూరు, సర్వేపల్లి, కావలి నియోజకవర్గాల్లో ఈ పంట సాగు జరిగిందన్నారు. 1010 రకం ధాన్యం కొనుగోలు చేయలేమని అధికారులు తేల్చేయడంతో రైతులు ప్రత్యామ్నాయం చూసుకున్నారన్నారు. కెఎన్ఎం తదితర వెరైటీల ధాన్యం కొనుగోళ్లను ఇప్పటి వరకు ప్రారంభించలేదన్నారు. సన్నరకమైన కెన్ఎం వెరైటీ ధాన్యాన్ని గత ఏడాది కూడా కొనుగోలు చేశామని, ఈ ఏడాది కొనుగోలు చేయకపోవడంతో రైతులకు సమాధానం చెప్పుకోవాల్సిన పరిస్థితి వచ్చిందన్నారు. 2017-18లో 49 వేల టన్నుల, 2019-20లో 1.22 లక్షల టన్నుల ధాన్యాన్ని రెండో పంట సీజన్ లో ప్రభుత్వం కొనుగోలు చేసిందన్నారు. రైతులు పుట్టి(860 కిలోలు)కి సుమారు ఐదు వేల రూపాయలు నష్టపోతున్నారన్నారు. ఎకరాకు నాలుగు పుట్ల చొప్పున రైతులకు రూ.15 వేల నుంచి రూ.20 వేల వరకు నష్టం వస్తోందన్నారు. సన్న రకమైన కేఎన్ఎం ధాన్యాన్ని మధ్యాహ్న భోజన పథకం కోసమైనా రైతుల నుంచి మద్దతు ధరకు కొనుగోలు చేయాలని కోరుతున్నామన్నారు.

ఆరోగ్య శ్రీ సరిగా అమలు కావడం లేదు..

ఆరోగ్య శ్రీ అమలు చేయడానికి ప్రముఖ ఆసుపత్రులు విముఖత చూపుతున్నాయని, సోమిరెడ్డి తెలిపారు. సిఎం రిలీఫ్ ఫండ్ కోట్లు ఇస్తున్నా, ఆరోగ్య సేవలు మెరుగుపడాల్సి ఉందన్నారు. నెల్లూరులో అపోలో, కిమ్స్ ముఖ్యమైన ఆస్పత్రులు 2014-19లో ఆ ఆస్పత్రుల యాజమాన్యాలు ఆరోగ్యశ్రీ పథకాన్ని అడిగితీసుకున్నాయని, సీఎంగా జగన్ రెడ్డి వచ్చాక ఆయన పాలనలో ఆరోగ్యశ్రీ తమకొద్దు బాబోయ్ అంటూ వదిలేసుకున్నాయన్నారు.



మాట్లాడుతున్న ఎంఎల్ఎ సోమిరెడ్డి

కందుకూరులో హైటెన్షన్..

రామాయపట్నం వెళ్లకుండా 'బుర్రా'ను అడ్డుకున్న పోలీసులు

ప్రజాశక్తి-కందుకూరు : రామాయపట్నం పోర్ట్ సందర్శన కు కందుకూరు నుంచి బయలుదేరిన కందుకూరు నియోజకవర్గ వైసిపి ఇన్‌ఛార్జి బుర్రా మధుసూదన్ యాదవ్ ను మంగళవారం పోలీసులు అడ్డుకున్నారు. కందుకూరు పోస్ట్ ఆఫీస్ సెంటర్ కి వచ్చిన బుర్రాను వెల్లడానికి వీళ్లేదంటూ అడ్డుకున్నారు. కారు కదలకుండా పోలీసులు ఎదురుగా నిలబడ్డారు. తాను వైసిపి జిల్లా అధ్యక్షుడు కాకాణి గోవర్ధన్ రెడ్డి రామా యపట్నం పోర్ట్ సందర్శనకు వస్తున్నారని, అక్కడ జరుగుతున్న పనులను పరిశీలిస్తాం తప్ప ధర్నాలు వంటివి చేయమని బుర్రా పోలీసులకు చెప్పారు. అయినా కదలడానికి వీల్లేదు అంటూ కందుకూరు సిఐ అన్వర్ బాషా ఆపారు. తాము గొడవ చేయడానికి పోవడం లేదని రామాయపట్నం సందర్శన మాత్రమే చేస్తామని బుర్రా శత విధాల మాటలతో యుద్ధం చేశారు. అయినా కుదరదని అడ్డుకున్నారు. కందుకూరు పట్టణ నడిబొడ్డున బుర్రాకు, పోలీసులకు మధ్య మాటల యుద్ధం కొనసాగు తుండడంతో ఇక్కడ ఏదో జరుగుతుందని ప్రజలు పెద్ద సంఖ్యలో అక్కడికి చేరుకున్నారు. ఇద్దరి మధ్య వాగ్వాదం జరిగింది. బుర్రా ఎంత చెప్పినా పోలీసులు వినలేదు. రామాయపట్నం పోవడం లేదని.. తాడేపల్లి పోతామని అనుమతి ఇవ్వాలని బుర్రా మధుసూదన్ యాదవ్ పోలీసులను అడిగారు. అయినా అనుమతివ్వలేదు. దీంతో కారు దిగిన బుర్రా కాలి నడక ప్రారంభించాడు. తొలుత పోలీసులు అడ్డుకున్నారు. కొంతసేపటికి సిఐ అన్వర్ బాషా తాడేపల్లి వెళ్లడానికి అనుమతిచ్చారు. దీంతో కారులో బుర్రా మధుసూదన్ యాదవ్ శింగరాయకొండ రోడ్డు వైపు వెళ్లి అక్కడ నుంచి కాకాణి గోవర్ధన్ రెడ్డి పర్యటిస్తున్న రామాయపట్నం పోర్టు సమీపానికి వెళ్లారు.



బుర్రాను అడ్డుకుంటున్న పోలీసులు

బాలకృష్ణకు 'కంచర్ల' కృతజ్ఞతలు

ప్రజాశక్తి-కందుకూరు :కేన్సర్ స్క్రీనింగ్ పరీక్ష సెంటర్ ను కుప్పం ప్రాంతంలో ప్రారంభించినందుకు బసవతారకం క్యాన్సర్ హాస్పిటల్ ఛైర్మన్, హిందూపురం ఎంఎల్ఎ నందమూరి బాలకృష్ణను కుప్పం అర్బన్ డెవలప్మెంట్ ఛైర్మన్, ప్రభుత్వ విప్, ఎంఎల్‌సి డాక్టర్ కంచర్ల శ్రీకాంత్ మంగళవారం అమరావతి అసెంబ్లీ ప్రాంగణంలో కలిసి కుప్పం నియోజకవర్గ ప్రజల తరఫున కతజ్ఞతలు తెలిపారు. కుప్పం నియోజకవర్గ ప్రజల కోసం తన వంతు సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని బాలకృష్ణ తెలిపినట్లు ఆయన వెల్లడించారు.



బాలకృష్ణను కలిసిన ఎంఎల్‌సి కంచరల శ్రీకాంత్

ఆర్థిక సాయం అందజేత

ప్రజాశక్తి -నెల్లూరు కార్పొరేషన్ : పార్టీలకు అతీతంగా అనారోగ్యంతో బాధపడుతున్న టిడిపి నేతకు నెల్లూరు 13వ డివిజన్ కార్పొరేటర్ వైసిపి యువజన విభాగం అధ్యక్షులు ఊటుకూరు నాగార్జున ఆర్థిక చేయూత ఇచ్చారు. స్థానిక డివిజన్‌కు చెందిన తెలుగు దేశం నేత మరియు నారా లోకేశ్ సేవా సమితి అధ్యక్షులు కంచి మల్లికార్జున రెడ్డి అనారోగ్యంతో ఉన్నారని తెలుసుకొని రాజకీయాలకతీతంగా వారిని పరామర్శించి ఆర్థికంగా సహాయం అందించారు. రాజకీయాలు వేరు మానవత్వం వేరని తనకు సన్నిహితులైన మల్లికార్జున రెడ్డికి అండగా ఉండటం తనకి ఎంతో సంతప్తిని ఇచ్చిందని నాగార్జున అన్నారు.

టిడ్కో గృహాలు పరిశీలన

ప్రజాశక్తి -నెల్లూరు కార్పొరేషన్ :కార్పొరేషన్ కమిషనర్ వై.ఓ నందన్ కొండ్లపూడి ప్రాంతంలోని టిడ్కో గహాల ప్రాంగణం, హౌసింగ్ లేఅవుట్ ప్రాంతాలను పరిశీలించారు. టిడ్కో గహాలలో నివాసం ఉంటున్న లబ్ధిదారుల సంఖ్య, లేఅవుట్ ప్రాంతంలో కేటాయించిన ప్లాట్లు, నిర్మించిన గహాలు తదితర అంశాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. నెల్లూరు నగరపాలక సంస్థ పరిధిలో అర్హులైన లబ్ధిదారులందరికీ టిడ్కో గహాలను అందించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. నగరపాలక సంస్థ ఇంజనీరింగ్ విభాగం ఎస్.ఈ రామ్మోహన్ రావు, ఈ.ఈ అనిల్ కుమార్, హౌసింగ్ విభాగం అధికారులు పాల్గొన్నారు.

వాటర్ ట్యాంకులను శుభ్రపరచాలి : సిపిఎం



వాటర్ ట్యాంకులను శుభ్రపరచాలని డిమాండ్ చేస్తున్న సిపిఎం నాయకులు

ప్రజాశక్తి-నెల్లూరు

వాటర్ ట్యాంకులను శుభ్రపరచి ప్రజలకు సురక్షిత నీరు అందించాలని సిపిఎం నాయకులు డిమాండ్ చేశారు. మంగళవారం 31వ డివిజన్‌లోని సమ్మర్ స్టోరేజీ ట్యాంకును సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మాదాల వెంకటేశ్వర్లు, సిపిఎం రూరల్ కార్యదర్శి కొండాప్రసాద్ సంయుక్త ఆధ్వర్యంలో బృందం పరిశీలించింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రూరల్ ప్రాంతం ప్రజల దాహార్తిని తీర్చేందుకు ప్రజాధనాన్ని ఖర్చు చేసి సమ్మర్ స్టోరేజీని ప్రభుత్వం నిర్మించిందన్నారు. ప్రస్తుతం ఆ సమ్మర్ స్టోరేజ్ ద్వారా రూరల్ నియోజకవర్గ పరిధిలోని పలు డివిజన్లకు సరఫరా అవుతున్న నీరు పురుగులు, గుర్రపు డెక్క, దుర్గంధభరితం వెదజల్లే వాసనతో సరఫరా అవుతుందన్నారు. ఈ నీటిని తాగి ప్రజలు విషజ్వరాల భారినపడుతున్నారన్నారు. ఈ సమస్యపై కార్పోరేషన్ కమిషనర్ స్పందించి వెంటనే అన్ని డివిజన్లో వాటర్ ట్యాంకుల్లో పరిశీలించి స్వచ్ఛమైన నీళ్ల ప్రజలకు సరఫరా చేసేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలన్నారు. వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో ట్యాంకుల్లో బ్లీచింగ్‌తో శుభ్రపరచాలన్నారు. 31 వ డివిజన్ శాఖ కార్యదర్శి బి నాగేశ్వర్ రెడ్డి. ఎస్.కె ఖలీల్. ఎం ముత్యాలు. ఎస్ కే రహీం. ఎస్.కె మున్వర్. ఎస్డి జబ్బర్. పెంచలయ్య. బాలు. నాగ శేషు.రమణారెడ్డి ఉన్నారు.

గుడ్లూరు : గుడ్లూరు- రాళ్లపాడు భారీ మంచినీటి పథకం ద్వారా కందుకూరు నియోజకవర్గం పరిధిలోని 113 గ్రామాలకు సరఫరా చేస్తున్న తాగునీరు కలుషితంగా వస్తున్నాయని గుడ్లూరు మండల సిపిఎం కన్వీనర్ జి వెంకటేశ్వర్లు పేర్కొన్నారు. ఈ సమస్యను ప్రజలు సిపిఎం దష్టికి తీసుకురావడంతో సిపిఎం ప్రతినిధుల బృందం మంగళవారం పరిశీలించింది. ఈ సందర్భంగా జి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ గుడ్లూరు,ఉలవపాడు లింగసముద్రం మండలాల్లోని 113 గ్రామాలకు స్వచ్ఛమైన తాగునీరు అందించాలని డిమాండ్ చేశారు. సైడ్ కాలవలు వీధులు శుభ్రం చేసి బ్లీచింగ్ పిచికారి చేసి పంచాయతీలు పరిశుభ్రం చేయాలని సిపిఎం నాయకులు అధికారుల దష్టికి తీసుకువచ్చారు మండల సిపిఎం కన్వీనర్ జి వెంకటేశ్వర్లు సిపిఎం కార్యదర్శిలు కొట్టే వెంకయ్య గుత్తి మల్లికార్జునరావు రామాల శివరామిరెడ్డి డి బాలకోటయ్య దామ కష్ణయ్య వల్లెపు కొండయ్య ఉన్నారు.



మాట్లాడుతున్నసిపిఎం నాయకులు

ఉదయగిరిని జిల్లా చేయాలని వినతి

ప్రజాశక్తి-ఉదయగిరి : ఉదయగిరిని జిల్లా ఏర్పాటు చేయాలంటూ నాయీ బ్రాహ్మణులు మంగళవారం స్థానిక తహశీల్దార్ ఎల్.రామ్మోహన్‌కు జిల్లా ఏర్పాటు సాధ్యసాధ్యాలపై డాక్యుమెంట్ రూపంలో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత ఆరేళ్లగా జిల్లా ఏర్పాటు అవశ్యకత ఉద్యమాలు నిర్వహిస్తున్నామన్నారు. పాలకులు ఈ ప్రాంత అభివృద్ధికి జిల్లా ఏర్పాటు చేయడమే ఏకైక మార్గమన్నారు. జిల్లా ఏర్పాటు చేస్తే ఈ ప్రాంతంలో విద్య వైద్యం రోడ్డు సాగు తాగునీరు అన్ని రకాలుగా అభివృద్ధి పరంగా ముందుకు సాగుతుందన్నారు. కార్యక్రమంలో నాయీ బ్రాహ్మణులు వల్లూరు ప్రసాద్, గాజులపల్లి నారాయణ, ఏపీలగుంట సునీల్, మైదుకూరు శ్రీనివాసులు వల్లూరు వెంకటేశ్వర్లు, చిరువెళ్ల ఉదయ్, వల్లూరు వెంకటరత్నం పాల్గొన్నారు.

కుర్చీల వితరణపై ధన్యవాదాలు

ప్రజాశక్తి-ఉదయగిరి : స్థానిక సబ్ ట్రెజరీ కార్యాలయంలో ఫర్నిచర్ కొరతతో కార్యాలయ సిబ్బంది ఇటు కార్యాలయానికి వచ్చే ఉద్యోగులు, పింఛనుదారులు ఇబ్బందులు పడుతుండడంతో దాతలు ముందుకు వచ్చి మంగళవారం కుర్చీలు వితరణ చేశారు. అందులో భాగంగా రిటైర్డ్ ఉద్యోగుల ఉపాధ్యాయుల సంఘం ఉదయగిరి తాలూకా అధ్యక్షుడు షేక్ ఖాదర్ బాషా రూ.6వేలు విలువ చేసే కుర్చీలను వితరణ చేశారు. కార్యాలయంలో ఫర్నిచర్ కొరత కొంతవరకు తీర్చినందుకు సబ్ ట్రెజరీ అధికారి ఉస్మాన్ ఆయనకు ధన్యవాదాలు తెలిపారు.

నియామక పత్రాలు అందజేత

ప్రజాశక్తి-ఉదయగిరి : ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలోని 9 మంది హెల్పర్ కార్యకర్తలకు సిడిపిఒ వై.పుష్పలత నియామక పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా మంగళవారం స్థానిక కార్యాలయంలో సీతారామపురం, ఉదయగిరి, వరికుంటపాడు మండలాల్లోని అంగన్‌వాడీ కేంద్రాల్లో 9 మందిని హెల్పర్లుగా నియమిస్తూ నియామక పత్రాలను అందజేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ వీరికి 9, 11వ తేదీల్లో ఆత్మకూరు, కందుకూరు ఆర్‌డిఒ కార్యాలయంలో ఇంటర్వ్యూలు నిర్వహించారని వాటిలో ఎంపికైన ఈ 9 మందికి హెల్పర్ల నియామక పత్రాలు ఇచ్చామన్నారు. కార్యక్రమంలో సూపర్‌వైజర్ షాను నూతనంగా ఎంపికైన హెల్పర్ కార్యకర్తలు పాల్గొన్నారు.

వీధి విక్రయదారుల కళ్యాణ మేళాలు

ప్రజాశక్తి-కావలి : కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఆదేశాల మేరకు కావలి పురపాలక సంఘ పరిధిలో ప్రధానమంత్రి స్వానిధి 2.0 పథకం కింద సెప్టెంబరు 17 నుండి అక్టోబరు 2 వరకు వీధి విక్రయదారుల కోసం లోక కళ్యాణ మేళాలు నిర్వహించనున్నామని కమిషనర్ జి.శ్రావణ్ కుమార్ ప్రకటనలో తెలిపారు. ఈ మేళాలలో వీధివిక్రయదారుల గుర్తింపు, ప్రొఫైలింగ్, గుర్తింపుకార్డుల పంపిణీ, అర్హులైన వారికి బ్యాంకు ఋణసౌకర్యం కల్పించడమనేవి వివరించారు. డిజిటల్ పేమెంట్లపై అవగాహన, లైసెన్సు మంజూరు, హెల్త్ క్యాంపులు ఏర్పాటు చేయనున్నామన్నారు. ఈ మేళాలలో స్థానిక బ్యాంకు మేనేజర్లు, వైద్య ఆరోగ్య శాఖ అధికారులు, పురపాలక శాఖ అధికారులు, సిబ్బంది పాల్గొంటారని తెలిపారు.

వికలాంగుల జీవితాల్లో వెలుగులు

ప్రజాశక్తి-కావలి : రాష్ట్రంలో వికలాంగుల జీవితాలలో వెలుగులు నింపిన గొప్ప నాయకులు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అనిపారా స్పోర్ట్స్ కమిటీ జిల్లా అధ్యక్షుడు టి.సి.మాల్యాద్రి నాయుడు తెలిపారు. మంగళవారం పట్టణంలోని స్థానిక జర్నలిస్ట్ క్లబ్లో ఆయన మీడియా సమావేశం నిర్వహించి మాట్లాడారు. పారా ఒలంపిక్స్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో సెప్టెంబర్ 27 నుండి ఢిల్లీలో అక్టోబర్ 7 వరకు ప్రపంచస్థాయి పారా అథ్లెటిక్స్ జరుగును అని ఈ క్రీడల్లో జిల్లా నుంచి అధ్యక్షుడు టి.సి. మాల్యాద్రి నాయుడు, పారా స్పోర్ట్స్ కమిటీ కార్యదర్శి కటారి యాదగిరి, ఇంటర్నేషనల్ ప్లేయర్ వి.భవానిలను ఎంపిక చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో స్వచ్ఛంద సంస్థల గౌరవ అధ్యక్షులు ఖాదర్ బాషా పాల్గొన్నారు.

యూరియా వినియోగంపై సదస్సు

ప్రజాశక్తి-కోవూరు : కోవూరు మండల రైతు సేవా కేంద్రంలో అధిక యూరియా వాడకంపై అవగాహన సదస్సు నిర్వహించారు. సహాయ వ్యవసాయ సంచాలకులు అనిత మాట్లాడుతూ ఎకరానికి గరిష్టంగా 105 కిలోల యూరియానే మూడు విడతలుగా వాడాలని సూచించారు. అధిక యూరియా వాడకం వల్ల చీడపీడలు పెరగడంతో పాటు నేల ఆరోగ్యం దెబ్బతింటుందని హెచ్చరించారు. కార్యక్రమంలో వ్యవసాయ శాఖ అధికారిణి లక్ష్మీ, వీఎఎ రాజ్యలక్ష్మి పాల్గొన్నారు.

తాగు, సాగునీరు అందించాలి

ప్రజాశక్తి-మర్రిపాడు

రైతులకు తాగు, సాగునీరు అందించాలని రైతు సంఘం నాయకులు పేర్కొన్నారు. ఈ మేరకు మంగళవారం స్థానిక పుచ్చలపల్లి సుందరయ్య భవన్‌లో రైతు సంఘం 3వ మండల మహాసభ ఎపి రైతు సంఘం జిల్లా కార్యదర్శి మూలి వెంగయ్య అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రైతుసంఘం సీనియర్ నాయకులు చంద్ర రాజగోపాల్ పాల్గొని మాట్లాడారు. దేశంలో వ్యక్తి, జంతు సంపదలు అధికంగా ప్రకృతి సహకరించినా పండించలేరన్నారు. 80 లక్షల కోట్ల ఆహార ధాన్యాలను ఉత్పత్తి చేస్తున్నారు. నాటికి 80శాతం మంది వ్యవసాయంపై జీవిస్తున్నారని, పరిశ్రమలు ఉంటే దేశం అభివృద్ధి చెందుతుందన్నారు. వ్యవసాయానికి కేంద్రం బడ్జెట్ రెండు శాతం ఇస్తుందని, ఇతరులకు రూ.15 లక్షల కోట్లు సబ్సిడీ ద్వారా అందజేస్తున్నారని వ్యవసాయానికి ఇవ్వలేదన్నారు. కేంద్రం యూరియాపై రూ.2800 ఇస్తుందన్నారు. బిజెపి అధికారంలోకి వచ్చిన తర్వాత ఒకటిన్నర శాతం సబ్సిడీ ఇచ్చిందని, అదానీ, అంబానీలకు రూ.వేల కోట్ల సబ్సిడీ కేంద్రం ఇస్తుందని తెలియజేశారు. ఏ సమస్య వచ్చినా రైతులందరూ పార్టీలకు అతీతంగా కలిసికట్టుగా పోరాడాలని పిలుపునిచ్చారు. పంజాబ్‌లో రైతులు పండించే ధాన్యాన్ని


మాట్లాడుతున్న చంద్ర రాజగోపాల్

ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని తెలియజేశారు. సోమశిల ఉత్తర కాలువ పనులు పూర్తి చేస్తే మర్రిపాడు, ఉదయగిరి, వింజమూరు, ఆత్మకూరు మండలాలకు సాగు, తాగునీరు అందుతుందని, వెంటనే పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. సోమశిల ఆప్షన్ పనులు మధ్యలో నిలిపివేయడాన్ని త్వరగా పూర్తి చేయాలన్నారు. ఉత్తర కాలువ నిర్మాణానికి రూ.500 కోట్లు కేటాయించాలన్నారు. గుత్తేదారు 5శాతం తగ్గించుకుంటే పనులు పూర్తవుతాయన్నారు. పడమటి నాయుడు పల్లి భూసేకరణ పూర్తి అయినందున భూ పరిహారం ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. మండలంలో ఫ్లోరైడ్ సమస్య అధికంగా ఉన్నందున ప్రజలు పలు వ్యాధులతో సతమతం అవుతున్నారన్నారు. రైతుసంఘం జిల్లా అధ్యక్షులు శ్రీరాములు మాట్లాడుతూ మండలం మెట్టప్రాంతం మెట్ట పంటలు పండిస్తున్నారని తెలిపారు. ఈ మధ్య కాలంలో కొన్ని ప్రాంతాల్లో వరి పండిస్తున్నారన్నారు. నీటి వనరులు లేకపోవడంతో మెట్టపై లేని జొన్న, సజ్జ, బొప్పాయి వంటి పంటలు పండిస్తున్నారన్నారు. పరిశ్రమలు లేకపోవడంతో ఉపాధి అవకాశాలు కూడా లేవన్నారు. సోమశిల హైలెవెల్ కెనాల్ పనులు పూర్తి చేసి రైతులకు తాగు, సాగునీరు అందించాలని ఆయన కోరారు. అనంతరం రైతుసంఘం మండల నూతన కమిటీని ఎన్నుకున్నారు. మండల రైతు కార్యదర్శి బొల్లాపల్లి సుధాకర్, ఉపాధ్యక్షులు గంగినేని తిరుపతి, సహాయ కార్యదర్శి బారెడ్డి వెంకటసుబ్బారెడ్డి, సభ్యులు వెలుతుర్ల వీరయ్య, ఎండి గౌస్, ఖలీమ్ శ్రీనివాసులు రెడ్డి, ఎర్రమల మస్తానయ్య, మూలి చిన్న వెంగయ్య, బాలకొండారెడ్డి, మాదాల సుబ్బారావు, చెరుకూరి రంతు, కర్నాటి సుబ్బారెడ్డి, నాయుడు వెంకటరెడ్డి, ముప్పాళ్ళ హజరత్తయ్య, మాదుపూరు శ్రీను, కృష్ణకుమారి, వసంతకుమారిలు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి ఎస్‌డి రహంతుల్లా, సిఐటియు మండల కార్యదర్శి బత్తల రత్నయ్య, భవన నిర్మాణ కార్మిక సంఘం నాయకులు జాన్సన్, మహిళా సంఘం నాయకురాలు మూలి ప్రమీల పాల్గొన్నారు.

ఆక్రమిత భూములు పరిశీలన

ప్రజాశక్తి-మర్రిపాడు

మండలం జాతీయ రహదారికి పక్కన ఉన్న ప్రభుత్వ భూములను కొంతమంది భూ అక్రమార్కులు రాత్రికి రాత్రే ఆక్రమించారన్న సమాచారం మేరకు ఆత్మకూరు రెవెన్యూ డివిజనల్ అధికారి బి.పావని మంగళవారం పరిశీలించారు. గత రెండు రోజుల నుంచి 1083, 1165, 1167 సర్వే నెంబర్ గల భూములు ఆక్రమణకు గురవుతున్న సమాచారం తెలియడంతో గ్రామ రెవెన్యూ అధికారి నవీన్ సంఘటన స్థలానికి చేరుకొని ప్రభుత్వ భూములు ఆక్రమణకు గురవుతున్నట్టు గుర్తించి సంబంధిత రెవెన్యూ అధికారికి సమాచారం తెలియజేశారు. ప్రభుత్వ భూములపై ఎవరైనా భూ అక్రమార్కులు దురాక్రమణలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని తహశీల్దార్ అనిల్ కుమార్ యాదవ్ హెచ్చరించారు. కార్యక్రమంలో ఆర్‌ఐ సాయికిరణ్, విలేజ్ సర్వేయర్ సుదర్శన్ రెడ్డి, గ్రామ రెవెన్యూ అధికారి నవీన్, రాజా, తదితరులు పాల్గొన్నారు.


భూములను పరిశీలిస్తున్న ఆర్‌డిఒ

12గంటల పనివిధానం దారుణం

ప్రజాశక్తి-అల్లూరు

కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ఎన్నో పోరాటాలు చేసి సాధించిన 8గంటల పని విధానాన్ని రద్దు చేసి 12గంటల పని విధానాన్ని తీసుకురావాలని కుయుక్తులు పన్నుతుందని సిఐటియు నాయకులు విమర్శించారు. మండల పరిధిలోని మసీద్ సెంటర్ వద్ద రహీద్ హైరర్స్‌లో మంగళవారం మూడో మండల మహాసభ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సిఐటియు జిల్లా అధ్యక్షులు టివివి ప్రసాద్ ముఖ్య అతిథులుగా పాల్గొని మాట్లాడారు. అప్పట్లో చికాగో నగరంలో 8 గంటల పనిదినం కోసం పోరాటం జరిపి విజయం సాధించి కొనసాగిస్తున్నారని, ఇప్పుడు కేంద్రంలో బిజెపి ప్రభుత్వం అధికారంలో ఉండటంతో 8గంటల పనిదినాలు 12 గంటలకు మారుస్తుందని ఆరోపించారు. కార్మికులు ఐక్యంగా ఉండి 8గంటల పని దినాలనే కొనసాగించాల్సిన అవసరం ఉందన్నారు. అనంతరం 11, 12వ తేదీల్లో టిపి గూడూరులో జరిగే మహాసభలు జయప్రదం చేయాలని కోరారు. కార్యక్రమంలో మండల కార్యదర్శి గోపాసాని రమేష్, జిల్లా సిఐయుటి అధ్యక్షులు కంచుపాటి విజయలక్ష్మి, ఇసుకపల్లి కార్యదర్శి పార్టీ భాస్కర్, అల్లూరు టౌన్ కార్యదర్శి షేక్ రషీద్, నేతకాని రమణయ్య, ఆశావర్కర్లు, అంగన్‌వాడీ టీచర్లు, కార్మికులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న టివివి ప్రసాద్

బార్ నిర్మాణం చేపడితే ఊరుకోబోం..

- పుల్లారెడ్డినగర్ మహిళల హెచ్చరికలు

ప్రజాశక్తి-కావలి : పుల్లారెడ్డి నగర్‌లో నిబంధనలకు విరుద్ధంగా కొత్తగా నిర్మిస్తున్న బార్ అండ్ రెస్టారెంట్‌పై స్థానిక మహిళలు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేసి, బార్ నిర్మాణాన్ని వెంటనే నిలిపివేయాలని, లేకపోతే ఉద్యమానికి సిద్ధమని హెచ్చరికలు చేశారు. మంగళవారం స్థానిక జర్నలిస్ట్ క్లబ్‌లో పుల్లారెడ్డి నగర్ మహిళలతో కలసి కావలి ఉమెన్ ఫోర్స్ కన్వీనర్ చాకలికొండ శారద పాల్గొని మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా శారద, డాక్టర్ కల్పన, హరీష్ మాట్లాడుతూ పుల్లారెడ్డి నగర్ చాలా ప్రశాంతమైన నివాస ప్రాంతమని, ఇక్కడ సత్యనారాయణ స్వామి ఆలయంతో పాటు, పలు విద్యాసంస్థలు, బ్యాంకులు ఉన్నాయని తెలిపారు. ఇలాంటి ప్రాంతంలో బార్ అండ్ రెస్టారెంట్ ఏర్పాటు చేస్తే, శాంతిభద్రతలకు విఘాతం కలుగుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. స్థానిక మహిళలు పద్మ, సునీత, నరసమ్మ, స్థానికులు కృష్ణారావు, సుబ్బారెడ్డి, సుధాకర్, గోపి, తదితరులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న శారద

అగ్నిమాపక శాఖ ఉద్యోగికి సత్కారం

ప్రజాశక్తి-కావలి : వైకుంఠపురంలోని పాడుబడిన బావిలో గత శుక్రవారం పడిపోయిన తల్లీబిడ్డలను కాపాడడంలో కీలకపాత్ర వహించిన రాష్ట్ర విపత్తు స్పందన, అగ్నిమాపక శాఖ ఉద్యోగి, రెడ్‌క్రాస్ జీవిత సభ్యుడు పొట్లూరి రమేష్‌ను మంగళవారం రెడ్‌క్రాస్ ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించారు. కావలి రెడ్‌క్రాస్ ఉపాధ్యక్షుడు డాక్టర్ బి.రవికుమార్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో పలువురు రెడ్‌క్రాస్ సభ్యులు రమేష్ సేవలను అభినందించారు. కావలి రెడ్‌క్రాస్ చైర్మన్ డి.రవిప్రకాష్ మాట్లాడుతూ గతంలో కావలి రెడ్‌క్రాస్ విపత్తు నిర్వహణ బృందానికి రమేష్ ఫైర్ ఫైటింగ్‌లో శిక్షణ ఇచ్చినట్లు తెలిపారు. కావలి రెడ్‌క్రాస్ విపత్తు నిర్వహణ సబ్ కమిటీ కన్వీనర్ జనిగర్ల మనోహర్ మాట్లాడుతూ కావలి పరిసర ప్రాంతాలలో ఏదైనా అగ్నిప్రమాదం జరిగిన సమాచారం తమకు ఇస్తే వెంటనే తక్షణ సహాయ కిట్ అందజేస్తామన్నారు. రమేష్ తమ విపత్తు నిర్వహణ కమిటీ సభ్యునిగా చేర్చుకుంటున్నట్లు తెలిపారు. డాక్టర్ రవికుమార్ మాట్లాడుతూ రెడ్‌క్రాస్ ద్వారా విపత్తు నిర్వహణ, సిపిఆర్‌లో శిక్షణా కార్యక్రమాలు పునః ప్రారంభిస్తామని, ప్రతీ ఇంటిలో సీపీఆర్ చేసే విధానం తెలిసిన వ్యక్తి ఉండడం అవసరమన్నారు. పలువురు రెడ్‌క్రాస్ సభ్యులు రమేష్ సేవలను కొనియాడారు. కార్యక్రమంలో రెడ్ క్రాస్ వైస్ చైర్మన్ కె హరినారప రెడ్డి, పాలకమండలి సభ్యులు ఓరుగంటి వెంకటేశ్వర్లు, బెజవాడ ప్రసన్నకుమార్, యన్.ప్రణీత్, జూనియర్ రెడ్‌క్రాస్ కన్వీనర్ జి.హరనాథ్, ఉపాధ్యాయ సంఘం నేత కెవి రత్నం, కంచర్ల మురళీకృష్ణ, కె.బ్రహ్మానందం, మందా కిరణ్‌కుమార్, తదితరులు పాల్గొన్నారు.



అసెంబ్లీలో నిరుద్యోగుల సమస్యపై చర్చించాలి

ప్రజాశక్తి-ఎడ్యుకేషన్ : అసెంబ్లీ సమావేశాల్లో నిరుద్యోగుల సమస్యపై చర్చించాలని డిమాండ్ చేస్తూ ఎఐవైఎఫ్ ఆధ్వర్యంలో మంగళవారం కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించారు. ప్రభుత్వ శాఖలలో ఖాళీగా ఉద్యోగాలను భర్తీ చేయాలని నినాదాలతో హోరెత్తించారు. ఈ సందర్భంగా ఎఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి షేక్.మున్నా మాట్లాడారు. రాష్ట్ర వ్యాప్తంగా ఖాళీగా ఉన్న ప్రభుత్వ శాఖల పోస్టుల భర్తీకి తక్షణమే నోటిఫికేషన్ విడుదల చేయాలని డిమాండ్ చేశారు. అసెంబ్లీ సమావేశాల్లో నిరుద్యోగ భృతి రూ.3వేలు తీర్మానం చేయాలని కోరారు. నిరుద్యోగ సమస్య పరిష్కరించేలా రాష్ట్ర వ్యాప్తంగా పరిశ్రమలు నెలకొల్పి నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని కోరారు. అమరావతి రాజధాని ప్రాంతాన్ని తక్షణమే ఫ్రీజోన్‌గా ప్రకటించి, నూతనంగా నిర్మించే పరిశ్రమల్లో, నిరుద్యోగ యువతకు 70శాతం ఉద్యోగ అవకాశాలు కల్పించాలని కోరారు. ఎఐవైఎఫ్ నగర అధ్యక్షులు షేక్.గౌస్ బాషా, సర్దార్ మీరా,వాసుదేవరెడ్డి, మనోహర్, షాజహాన్, దిలీప్, అహ్మద్, నయాజ్, తదితరులున్నారు.

వియస్‌యు వైస్‌ఛాన్సలర్‌కు సన్మానం

ప్రజాశక్తి-నెల్లూరు

విక్రమ సింహపురి యూనివర్శిటీ (వి.ఎస్.యు) వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ అల్లం శ్రీనివాసరావు మరో కీర్తి శిఖరాన్ని అధిరోహించారు. ప్రపంచ అగ్ర 2 శాతం శాస్త్రవేత్తల జాబితాలో ఆయనకు స్థానం లభించింది. అమెరికాకు చెందిన ప్రతిష్టాత్మక స్టాన్‌ఫోర్డ్ యూనివర్శిటీ పరిశోధకులు రూపొందించిన ఈ జాబితా అంతర్జాతీయంగా విశ్వసనీయత సాధించింది. వరుసగా 5వసారి ఈ జాబితాలో పేరురావడం గర్వించదగ్గ విషయం. ఈసారి విక్రమ సింహపురి యూనివర్శిటీనుండి ఈగుర్తింపు రావడం సంతోషదాయకం. భౌతిక శాస్త్రం, ఫోటానిక్స్, విభాగాల్లో ప్రొఫెసర్ శ్రీనివాసరావు చేసిన పరిశోధనలు అంతర్జాతీయంగా గుర్తింపు పొందాయి. ఇప్పటివరకు ఆయన 270కి పైగా పరిశోధనా పత్రాలు, పుస్తక అధ్యాయాలు ప్రచురించగా, 25 మంది పరిశోధక విద్యార్థులకు మార్గదర్శకత్వం వహించారు. ఈ విశిష్ట గౌరవం వి.ఎస్.యు. ప్రతిష్టతను మరింత ఎత్తుకు తీసుకెళ్తుందని అధ్యాపకులు, విద్యార్థులు హర్షం వ్యక్తం చేశారు. ప్రొఫెసర్ శ్రీనివాసరావు కృషి, నిబద్ధత వల్లే ఈ గుర్తింపు లభించిందని విశ్వవిద్యాలయ రిజిస్ట్రార్ డాక్టర్ కె.సునీత, వివిధ విభాగాధిపతులు అభినందనలు తెలిపారు.



ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలో తనిఖీ

ప్రజాశక్తి-మర్రిపాడు : జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని తహశీల్దార్ అనిల్ కుమార్ యాదవ్ మంగళవారం తనిఖీ చేశారు. ఆయన డాక్టర్ గోపీనాథ్ సమక్షంలో హాస్పిటల్లోనే పేషెంట్ వార్డులను ల్యాబ్, మెడికల్ స్టోర్‌లను పరిశీలించారు. ఆరోగ్య కేంద్రానికి వచ్చే రోగులకు వైద్యసదుపాయాలు ఎలా అందుతున్నాయని డాక్టర్‌ను అడిగి తెలుసుకున్నారు. వారివెంట వైద్య సిబ్బంది ఉన్నారు.



విద్యార్థి సంక్షేమ డీన్‌గా ప్రభాకర్

ప్రజాశక్తి-నెల్లూరు : విక్రమ సింహపురి యూనివర్శిటీ (వి.ఎస్.యు)లో విద్యార్థి సంక్షేమ విభాగం డీన్‌గా డాక్టర్ ఆర్.ప్రభాకర్ నియమితులయ్యారు. ప్రస్తుతం ఆయన వి.ఎస్.యు. కళాశాలలో ఇంగ్లీష్ విభాగంలో అసోసియేట్ ప్రొఫెసర్‌గా సేవలందిస్తున్నారు. విశ్వవిద్యాలయ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ అల్లం శ్రీనివాసరావు ఆదేశాల మేరకు ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా విశ్వవిద్యాలయ రిజిస్ట్రార్ డాక్టర్ కె.సునీత, కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య సిహెచ్. విజయ, ప్రొఫెసర్ యం. హనుమారెడ్డి, డాక్టర్ సుజయ్‌కుమార్, పిఆర్‌ఒ డాక్టర్ నీలమణికంఠ, తదితరులు డాక్టర్ ప్రభాకర్‌కు అభినందనలు తెలిపారు.



ఓటర్ల జాబితా వెరిఫికేషన్‌పై అవగాహన

ప్రజాశక్తి-వరికుంటపాడు : స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో మంగళవారం డిప్యూటీ తహశీల్దార్ నిమ్మల చెంచయ్య ఆధ్వర్యంలో ఓటర్ల జాబితా వెరిఫికేషన్‌పై సమీక్ష సమావేశం నిర్వహించారు. మండలం లోని అన్ని పంచాయతీల బిఎల్‌ఒలు ఈ సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా చెంచయ్య మాట్లాడుతూ 2002 నాటి ఓటర్ల జాబితా, ప్రస్తుత 2025 నాటి ఓటర్ల జాబితాను వెరిఫికేషన్ చేయాలని, ముఖ్యంగా ప్రస్తుత జాబితాలో 35 సంవత్సరాలు పైబడిన ఓటర్లు 2002 నాటికే ఓటర్ల జాబితాలో ఉన్నారో లేదో పూర్తి వివరాలను సేకరించి సమర్పించాలని బిఎల్‌ఒలకు సూచించారు. కార్యక్రమంలో మండల రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ హర్షద్, అన్ని పంచాయతీల బిఎల్‌ఒలు పాల్గొన్నారు.



కౌలు కార్డులపై అవగాహన

ప్రజాశక్తి-ఉదయగిరి : అర్హత కలిగిన ప్రతి కౌలు రైతుకు గుర్తింపు కార్డు ఇవ్వాలని వ్యవసాయ సహాయకులు గ్రామ రెవెన్యూ సిబ్బందికి తహశీల్దార్ ఎల్.రామ్మోహన్ అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మంగళవారం తహశీల్దార్ కార్యాలయంలో వ్యవసాయ రెవెన్యూ సిబ్బందికి పూర్తిస్థాయిలో అవగాహన ఆయన కల్పించి మాట్లాడుతూ ప్రతి గ్రామంలో అర్హత కలిగిన కౌలు రైతుకు ప్రభుత్వం అందించే ప్రతి పథకం అర్హత కలిగిన కవులు రైతులకు అందాలని చేసే సర్వే పక్కకు బందీగా సిబ్బంది పూర్తి చేయాలన్నారు. అనంతరం మండల వ్యవసాయ అధికారి విజయభాస్కర్ కృష్ణంపల్లి శకునాలపల్లి గ్రామ రైతులకు కౌలు రైతు కార్డు అవగాహన కల్పించి ప్రభుత్వ పథకాలు కవులు రైతు రుణాలు పొందాలంటే గ్రామంలో ఆరాధ కలిగిన ప్రతి రైతు అర్జీలను అందజేయాలని కోరారు.



సిఎంను కలిసిన ఎంఎల్‌ఎ ప్రశాంతిరెడ్డి

ప్రజాశక్తి-కోవూరు : ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడును కోవూరు ఎంఎల్‌ఎ వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి కలిశారు. మంగళవారం ఆయన కార్యాలయంలో కలిసిన ఎంఎల్‌ఎ ఈ సందర్భంగా కోవూరు నియోజకవర్గంలో పలు అభివృద్ధి అంశాలపై మాట్లాడారు. నియోజకవర్గంలో పెండింగ్ విషయాలను సిఎం దృష్టికి తెచ్చారు. నియోజకవర్గ అభివృద్ధికి సంబంధించి వివిధ అంశాలపై సీఎం చంద్రబాబుకు వినతి పత్రాలు అందజేశారు. అలాగే వివిధ సమస్యలను ఆయన దృష్టికి తీసుకువెళ్లారు. ప్రశాంతిరెడ్డి వినతులపై స్పందించిన సిఎం తగిన చర్యలు తీసుకుంటామన్నారు.



ఎంఎల్‌ఎలను కలిసి వైసిపి నేతలు

ప్రజాశక్తి-బిట్రగుంట : కావలి మాజీ శాసనసభ్యులు రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి నివాసంలో మంగళవారం అనంతపురం మాజీ శాసన సభ్యులు అనంత వెంకటరామిరెడ్డి, తాడిపత్రి మాజీ శాసనసభ్యులు పెద్దారెడ్డిని బోగోలు వైసిపి నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ మేరకు బోగోలు మండల వైసిపి కన్వీనర్ మద్దిబోయిన వీరరఘు, సీనియర్ నాయకులు రమణయ్య, పత్రి అంకుల్ అయ్యా, తోటపల్లి సాగర్, మల్లారెడ్డి, ఎంపిటిసి ఎకె సుందర్ రాజ్, రమణయ్య, చిన్ని, వైసిపి యువ నేతలు కలిసి పార్టీ నాయకులు, కార్యకర్తలపై టిడిపి వారు పెడుతున్న అక్రమ కేసుల గురించి వారు ఎదుర్కొంటున్న సమస్యలపై చర్చించుకున్నారు.

నేడు ఉచిత వైద్య శిబిరం

ప్రజాశక్తి-బుచ్చిరెడ్డిపాలెం : బుచ్చిరెడ్డిపాలెం పట్టణం సామాజిక ఆరోగ్య కేంద్రం పరిధిలో బుధవారం మెగా వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు డాక్టర్ పద్మజ ప్రకటనలో తెలిపారు. ఆసుపత్రి కమిటీ చైర్మన్ దొడ్ల కోదండరామిరెడ్డితో కలిసి ఆమె విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బుచ్చి సామాజిక ఆరోగ్య కేంద్రం పరిధిలో బుధవారం ఉదయం 9 గంటల నుండి సాయంకాలం 5 వరకు మెగా వైద్య శిబిరం నిర్వహిస్తామన్నారు. అందులో గర్భకోశ వ్యాధి నిపుణులు డాక్టర్ పద్మజ కంటికి సంబంధించి ప్రమీల చర్మవ్యాధులకు డాక్టర్ ప్రసాద్ దాంతో సంబంధిత డాక్టర్ రమ్య చిన్నపిల్లలకు వంశీకృష్ణ చెవి ముక్కు గొంతు సౌమ్యరెడ్డి ఆర్థో పొటీషియన్ డాక్టర్ హరితలు పాల్గొంటారని తెలిపారు. ఆస్పత్రి చైర్మన్ దొడ్ల కోదండరామిరెడ్డి మాట్లాడుతూ యువత రక్తదాన శిబిరంలో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు.